క్లుప్తంగా

మర్యాదపూర్వకంగా..



దేవసేనమ్మతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

గూడూరు: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీకి సంబంధించి పలు విషయాలపై చర్చించారు. దేవసేనమ్మ మాట్లాడుతూ గూడూరు పట్టణాభివృద్ధికి అందరి సహాయ సహకారాలు ఉంటాయని, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



టీచర్లను సత్కరిస్తున్న హెచ్‌ఎం, సహచర ఉపాధ్యాయులు

తడ: జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా చిన్నమాంబట్టు ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాఠశాలలో అంకిత భావంతో పని చేస్తూ, అందరితో ఆత్మీయంగా ఉంటూ బదిలీ అయిన ఉపాధ్యాయులు ఫామిద, రామమూర్తి, అనురాధ, హరిత, శ్రీనివాసులు, మంజులను పాఠశాల హెచ్‌ఎం ఫణివేణి, ఇతర ఉపాధ్యాయులు శాలువలు కప్పి, పూల మాలలతో సత్కరించారు.

నాడు–నేడు పనుల పరిశీలన



నాడు–నేడు పనులను పరిశీలిస్తున్న చైర్ పర్సన్

నాయుడుపేటటౌన్: పట్టణంలోని లోతువానిగుంట జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కే దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, నాయకులు శ్రీకాంత్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఆచార్య భరధ్వాజ సంస్థ సభ్యులు

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని మంగళంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుక్రవారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. సూళ్లూరుపేట ఆచార్య భరధ్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వి. నందినికి రూ.4,116, ఎం.వాణికి రూ. 2,116, ఎన్. హర్షితకు రూ.1,116, లొక్కు హర్షవర్ధన్‌కు రూ.1,016, యూ. ప్రత్యూషకు రూ.1,006 నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, సంస్థ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పౌరహక్కుల దినం



మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేష్‌బాబు

పెళ్లకూరు: మండలంలోని శిరసనంబేడు గిరిజన కాలనీలో శుక్రవారం వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమని, కుల, మత, విభేదాలు లేకుండా కలిసి మెలసి ఐక్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. రెండు గ్లాసుల ధోరణి విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామయ్య, ఎస్‌ఐ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నారా లోకేష్‌ది ఈవెనింగ్ వాక్

నాయుడుపేటటౌన్: నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర ఈవెనింగ్ వాక్ అని, కేవలం రాసుకున్న ఉకదంపుడు అసత్య ఆరోపణలకే ఈ యాత్ర పరిమితమైందని ఎమ్మెల్యే సంజీవయ్య విమర్శించారు. శుక్రవారం నాయుడుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. లోకేష్ సాయంత్రం పూట చేస్తున్న వాకింగ్‌లో కనీసం రాయించుకొచ్చిన స్క్రిప్ట్ కూడా సరిగా చదవలేని పరిస్థితిని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కోట సభలో రైతులు గురించి మాట్లాడే సమయంలో పుండు మీద కారం చల్లారు అనే మాటను సైతం పప్పు బాబు మాట్లాడలేక పోయారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. లోకేష్ ఇప్పటికైన తన పద్ధతి మార్చుకుని నడుచుకోవాలని ఎమ్మెల్యే హితవు పలికారు.

సురక్షతో ప్రతి కుటుంబాన్ని కలుస్తున్నాం



నాయుడుపేటటౌన్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేటటౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి కుటుంబాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలుస్తున్నామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేట ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం నుంచి నెల రోజులపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు జిల్లాధికారులు, సచివాలయ ఉద్యోగులు, జేసీఎస్, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు తదితరులు కలసి నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, తమ సమస్యలను పరిష్కారించుకోవాలన్నారు. నాయుడుపేట జేసీఎస్ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుగా సాగుతున్నారని, ఎమ్మెల్యే సంజీవయ్య కూడ అదే బాటలో నడుస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కే దీపిక, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, నాయకులు వెంకటరమణారెడ్డి, కే రాజారెడ్డి, కే మాధవరెడ్డి, ఓ కిషోర్ యాదవ్, ఎంపీపీ ధనలక్ష్మి, బీ మల్లికార్జునరెడ్డి, కే భవానీరెడ్డి, కే జయరామయ్య, వీ లక్ష్మీనారాయణరెడ్డి, కే చెంచయ్య, పీ హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

దొరవారిసత్రం: జగనన్న సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని అన్నారు. నెలబల్లి సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం తీరును శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం కింద ఎన్ని సర్టిఫికెట్లు గుర్తించారు, లబ్ధిదారులకు టోకన్లు ఇచ్చారా? లేదా అని అడిగి తెసుకున్నారు. ఒకటో తేదీన జరగబోయే జగనన్న సురక్ష ఏర్పాట్లు ప్రాంతాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ సింగయ్య ఉన్నారు.

ఉచితంగా 11 రకాల సేవలు

దక్కిలి: జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా 11 రకాల సేవలు అందించనున్నటులగూడూరు డీఎల్‌డీఓ వాణిరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఈఓపీఆర్డీ వెంకటాద్రి పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసమే సురక్ష

ఓజిలి: పేదల సంక్షేమం కోసమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేశారని టాస్క్‌ఫోర్స్ అధికారి రవికుమార్ అన్నారు. మండలంలోని ఇనుగుంట సచివాలయం పరిధిలోని పాళెంపాడు, రావిపాడు, వజ్జవారిపాళెం, ఇనుగుంట గ్రామాల్లో 7వ తేదీన జగన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో లబ్ధిదారులు వెళ్లి అధికారులు సర్వేను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వలంటీర్, గృహసారథులు తప్పని సరిగా వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? ఇంట్లో ఎవరికైనా జనన, మరణ, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? లేదా అని క్షుణ్ణంగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ర జనీకాంత్, కార్యదర్శి రమేష్, నాయకులు జడపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయండి

రాపూరు: మండలంలో జూలై ఒకటి నుంచి నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ అప్పాజీ పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎంపీడీఓ, తహసీల్దార్ రెండు బృందాలు ఏర్పడి 18 సచివాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై ఒకటి కంబాలపల్లె, సైదాదుపల్లె, జూలై 4వ తేదీ శానాయిపాళెం, సంక్రాంతిపల్లె, జూలై 6న నేల్లేపల్లె, వేపినాపి, 11న గిలకపాడు, బొజ్జనపల్లె, 13న సిద్ధవరం, జోరేపల్లె, 15న పంగిలి, రాపూరు, 18న మద్దెలమడుగు, 20న పెనుబర్తి, 22 తెగచర్ల, 25న గుండవోలు, 27న ఆకలివలస, 29వ తేదీన గోనుపల్లెలో సమావేశాలు నిర్వహించి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు.

నేడు మన్నారుపోలూరులో ప్రారంభం

సూళ్లూరుపేట: మండలంలోని మన్నారుపోలూరు సచివాలయంలో శనివారం ఉదయం 9 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి ప్రారంభించనున్నామని కమిషనర్ నరేంద్రకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్నారుపోలూరు సచివాలయం పరిధిలో సమస్యలున్న బాధితులు శనివారం వస్తే వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు.

సమర్థవంతంగా నిర్వహించాలి

వెంకటగిరిరూరల్: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సచివాలయం అధికారులు, వలంటీర్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. వెంకటగిరి రూరల్ మండలంలోని అన్ని సచివాలయాల్లో ఈ నెల 4 నుంచి 28వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

విజయవంతం చేయండి

సైదాపురం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జెడ్పీ సీఈఓ చిరంజీవి ఆదేశించారు. మండలంలోని చాగణంరాజుపాళెం, అనంతమడుగు గ్రామాల్లో శనివారం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వందశాతం మంది పేదలకు సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో వారం రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 1,260 అర్జీలు వచ్చాయన్నారు. వాటిలో 1,064 అర్జీలను శనివారం రోజు శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.



దొరవారిసత్రం: రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ చంద్రముని



దక్కిలి: అవగాహన కల్పిస్తున్న గూడూరు డీఎల్‌డీఓ వాణిరెడ్డి



ఓజిలి: పాళెంపాడులో లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్న అధికారులు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఈఓ చిరంజీవి

అడుగడుగునా జగనన్న సంక్షేమమే



లబ్ధిదారుకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట రూరల్: రాష్ట్రంలో అడుగడుగునా జగనన్న సంక్షేమమే కనిపిస్తుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని మంగానెల్లూరు సచివాలయం పరిధిలోని సుగ్గుపల్లె, వెలగలపొన్నూరు గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏ అనిల్ కుమార్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ఎం దేవేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జీ మలికార్జున్‌రెడ్డి, మీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, డీ లక్ష్మయ్య, టీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్టేడియం క్రీడాకారులతో కళకళలాడాలి



స్పోర్ట్స్‌మీట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రొటేరియన్లు

గూడూరు: స్టేడియం నిత్యం క్రీడాకారులతో కళకళలాడాలన్నదే స్టేడియం దాత అల్లూరు ఆదిశేషారెడ్డి కల అని, ఆయన కలను మనందరం కలసి సాకారం చేయాలని, ఆదిశేషారెడ్డి రోటరీ ట్రస్ట్ ఫర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మేనేజింగ్ ట్రస్టీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియం దాత, విద్యాప్రదాత ఆదిశేషారెడ్డి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్ మీట్‌ను నిర్వహించారు. ముందుగా ఆదిశేషారెడ్డికి ఘన నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ క్రీడా జ్యోతిని వెలింగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులకు ఆర్థికంగా సాయం అందించి, వారు ఉన్నత స్థానాలకు చేరేందుకు ఆదిశేషారెడ్డి సహకరించారన్నారు. ఈ స్టేడియం నిత్యం క్రీడాకారుతో కళకళలాడాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. ఈ స్టేడియం వేదికగా ఎందరో జాతీయస్థాయి క్రీడాకారులుగా కూడా గుర్తింపు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్‌లు దశరథరామిరెడ్డి, మునిగిరీష్‌లతోపాటు పీడీలు సుబ్రమణ్యం, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఏ సాగరంలో నా చెట్టు–నా భూమి



మొక్కలను చూపుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నాయుడుపేట: పట్టణంలోని ఎల్‌ఏ సాగరం పాఠశాలలో శుక్రవారం నా చెట్టు–నా భూమి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలోని వంద మంది విద్యార్థులకు వంద మొక్కలు పంపిణీ చేసి, వాటిని విద్యార్థులతో నాటించి, ఏడాదిపాటు సంరక్షించే బాధ్యత వారికి అప్పగించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం అన్నామణి మాట్లాడుతూ భూమిని కాపాడాలంటే మొక్కలు నాటాల్సిందే.. వాటిని కాపాడాల్సిందే అనే లక్ష్యంతో ఏడాది పాటు మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారానికి ఒకసారి మొక్క ఎదుగుదలను గుర్తించి ఫొటోలను అప్లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, సుబ్రమణ్యం, గురవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు

ఓజిలి: గురుపౌర్ణమి సందర్భంగా మానమాలలోని బాబా మందిరం ముస్తాబవుతోంది. సోమవారం ఉదయం ఐదు గంటలకు కాగడాహారతి, ఆరు గంటలకు జయజయసాయి నామం, పది గంటలకు రుద్రాభిషేకం, మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ, రాత్రి భజన కార్యక్రమం, పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే పెదపరియ, కురుగొండ, ఓజిలి గ్రామంలో బాబా మందిరంలో గురుపౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి

కోట: మండలంలోని గోవిందపల్లెలో శుక్రవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు హక్కులు, సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. తహసీల్దార్ పద్మావతి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఎంపీడీఓ భవానీ, కొత్తపట్నం సర్పంచ్ తిరుపాలయ్య, ఉపసర్పంచ్ ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

చిల్లకూరు: విద్యుత్ షాక్‌తో గేద మృతి చెందగా, దాని యజమానికి స్వల్ప గాయాలైన సంఘటన శుక్రవారం చిల్లకూరు శంకర గిరిజన కాలనీ సమీపంలో జరిగింది. బాధితుడి కథనం మేరకు.. శంకర గిరిజన కాలనీకి చెందిన వెంకటరమణయ్య అనే పాడి రైతు తన గేదెలను మేతకు వదిలాడు. ఈ క్రమంలో గ్రామంలో సమీపంలో ఓ పొలానికి దాని యజమాని పెన్సింగ్ ఏర్పాటు చేశాడు. దీనిపై విద్యుత్ తీగ తెగి పడింది. గేదె మేత మేస్తూ అక్కడికి వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందగా, దాన్ని రక్షించడానికి వెళ్లిన యజమాని వెంకటరమణయ్యకు స్వల్పగాయాలయ్యాయి.

ఓటర్ల జాబితా సిద్ధం చేయండి

సూళ్లూరుపేట: రెవెన్యూ డివిజన్ పరిధిలోని బీఎల్వోలు, తహసీల్దార్లు కలసి లోటుపాట్లులేని పక్కా ఓటర్ల జాబితాను తయారు చేయాలని ఆర్డీఓ చంద్రముని సూచించారు. పట్టణంలోని గోకులకృష్ణా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బూత్ లెవెల్ అధికారులు, తహసీల్దార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఎల్వోలకు కేటాయించిన పరిధిలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి, ఓటర్లను నికరంగా గుర్తించి, జాబితా సిద్ధం చేయడానికి సహకరించాలని కోరారు. ఫారం–6 నూతనంగా చేర్పులు, ఫారం–7 తొలగింపులు, ఫారం–8 మార్పులకు సంబంధించినవని, ఈ విషయాన్ని తెలియజేసి కొత్త ఓటర్లను చేర్పించడమే కాకుండా తొలగింపులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అలాగే పట్టణాల్లో మార్పులు సహజంగా ఉంటాయని, వాటిని కూడా జాగ్రత్తగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. వీలైనంత తొందరగా బీఎల్వోలు తమ పరిధిలోని ఇళ్లకు వెళ్లి వెరిఫికేషన్ చేయాలని ఆదేశాలిచ్చారు.

గురుకులం.. వసతుల సుగంధం

- నాబార్డు నిధులతో నూతన భవనం
- స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం



నిర్మాణంలో ఉన్న కళాశాల నూతన భవనం



గురుకులంలో నిర్మించిన మరుగుదొడ్లు

దొరవారిసత్రం: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో తొలి విడత మనబడి నాడు–నేడు కింద రూ.61.69లక్షలతో వివిధ మౌలిక వసతులు కల్పించారు. విద్యార్థుల సౌకర్యార్థం నూతనంగా మరుగుదొడ్లను రూ.24లక్షలతో నిర్మించారు. తాగునీటి సదుపాయం కోసం రూ.4 లక్షలు వెచ్చించారు. తరగతి గదుల్లో విద్యార్థుల కోసం రూ.12.90 లక్షలు వెచ్చించి ఫర్నిచర్ ఏర్పాటు చేశారు. అలాగే గురుకులంలో ఫ్యాన్లు, లైట్లు తదితర వాటి కోసం రూ.10 లక్షలు వెచ్చించారు. అంతేకాకుండా వివిధ పనుల కోసం గ్రీన్ చాక్‌బోర్డు, పెయిటింగ్, మేజర్, మైనర్ మరమ్మతుల కోసం సుమారు రూ.7 లక్షల వెచ్చించి అన్ని వసతులు కల్పించారు.

కళాశాల విద్యార్థుల కోసం...

బీసీ గురుకుల కళాశాల విద్యార్థుల కోసం 2023–24 ఏడాదికిగాను నాబార్డు నిధులు రూ.3.3 కోట్లు వ్యయంతో రెండు అంతస్తుల భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. స్వచ్ఛభారత్ పథకం కింద రూ.36 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణం పనులు చేపట్టారు. ఈ పనులు తదిదశకు చేరుకున్నాయి. భవనం నిర్మాణ పనులు త్వ రలో పూర్తి చేస్తామని ఏఈ వెంకట్‌కళ్యాణ్ తెలిపారు.

ప్రజారంజక పాలన జగనన్నకే సాధ్యం



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం: ప్రజారంజక పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని చాగణం రాజుపాళెం పంచాయతీలోని రాజుపాళెం మెయిన్, ఎస్టీ కాలనీలు, చుట్టిల్లు సంఘం, ఎర్ర సంఘం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నేదురుమల్లికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆయన 498 కుటుంబాలకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా అని ఆరా తీశారు ఈ కార్యక్రమంలో పెంచలకోన ఆలయ కమిటీ సభ్యురాలు ఎం సునీతమ్మ, నాయకులు ఎన్ అబ్బిరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు పోలయ్య, నేతలు వీ ప్రభాకర్ రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి మాలకొండారెడ్డి, రామచంద్ర రాజు, శ్రీనివాసులురాజు, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఎవరి పనులు వారు చేసుకోండి



ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న సభ్యులు

దొరవారిసత్రం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే వారందరూ ఎవరి పనులు వారు చేసుకోవాలని ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ సూచించారు. శుక్రవారం పీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఎంపీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి అభివృద్ధి కోసం మంజూరైన రూ.1.75 లక్షలు నిధులతో రోగులు, సిబ్బంది, ఆస్పత్రికి అవసరమైన పనులు చేస్తున్నట్లు తెలిపారు. రోగుల సౌకర్యార్థం ఆర్వో వాటర్ ప్లాంట్, బెడ్లపై దుప్పట్లు తదితర వసతులు కల్పిస్తున్నామని వైద్యాధికారి చైతన్య తెలిపారు. పీహెచ్‌సీలోని సిబ్బందికి యూనిఫామ్ ఉన్నప్పటికీ ఎవరూ ధరించకపోవడంతో సిబ్బంది ఎవరనే విషయం రోగులకు తెలియడం లేదని ఎంపీడీఓ సింగయ్య తెలిపారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తూ ఆస్పత్రి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పళనిరాజ్ పాల్గొన్నారు.

‘సాగరమాల’ను త్వరితగతిన పూర్తి చేయండి



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

చిల్లకూరు: మండలంలో సాగరమాల రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తహశీల్దార్ శ్రీనివాసులు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం వీఆర్వోలు, ఆర్‌ఐ, సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు గ్రామాల్లో రహదారి నిర్మాణానికి చేపట్టిన భూసేకరణలో భూ యజమానులకు ఇంకా పరిహారం అందించలేదని, దీనిపై ఆయా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాలం ఆరంభంలోగా పరిహారం చెల్లింపు పూర్తి అయితే సంబంధిత కాంట్రాక్టర్లు పనులు మొదలు పెడతారన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఐ రమ్యస్వాతి, సర్వేయర్ రాంకుమార్ పాల్గొన్నారు.

నృసింహుని సేవలో సెంట్రల్ స్పెషల్ సెక్రటరీ

రాపూరు: పెంచలకోనలోని పెనుశిల శ్రీలక్ష్మీనరసింహస్వామివారిని శుక్రవారం కేంద్ర ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ (రోడ్ అండ్ ట్రాన్స్‌పోర్టు) రవిప్రసాద్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవదేవేరుల ప్రత్యేక దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, ఈఓ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



హక్కులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న తహసీల్దార్

బాలాయపల్లి (శ్రీకాళహస్తి): రాజ్యాంగంతోపాటు పౌరహక్కులపై అవగాహన ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వేణుగోపాల్‌పురంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలన్నారు. హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్ గుడ్ హాస్పిటల్స్

Special Feature on Doctor's Day

దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదంలో శాశ్వత పరిష్కారం

- ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ ఎస్.శంకరయ్య

గూడూరురూరల్: అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదంలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని గూడూరులోని లక్ష్మీశంకర్ ఆయుర్వేద హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ఎస్.శంకరయ్య తెలిపారు. గూడూరులో ప్రజలకు గత మూడేళ్లుగా ఆయుర్వేద వైద్యం అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందానని చెప్పారు.

దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్ల నొప్పులు, సోరియాసిస్, పక్షవాతం, ఆస్తమా, సైనసైటిస్, గ్యాస్ట్రిక్ ట్రబుల్, బీపీ, షుగర్, ఫైల్స్ ఫిస్టులా తదితర వ్యాధులను పంచకర్మ వైద్య విధానాలైన స్నేహపానం, అభ్యంగనం, శిరోధార, వస్తి విధానాల ద్వారా నయం చేస్తున్నామని చెప్పారు. పట్టణంలోని నరసింగరావుపేట, రైల్వే బ్రిడ్జి ఎదురు గా ఉన్న తమ ఆయుర్వేద హాస్పిటల్‌లో దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేసి, శాశ్వత పరిష్కారం చూపించగలమని తెలిపారు. పిల్లల్లో జ్ఞాపక శక్తి, ,రోగ నిరోధక శక్తి పెరుగుదలకు ప్రతినెలా పుష్యమి నక్షత్రం రోజున స్వర్ణప్రాశన తమ హాస్పిటల్‌లో చేస్తామని తెలిపారు.



డాక్టర్ ఎస్.శంకరయ్య



శిరోధార విధానం ద్వారా చికిత్స

భక్తిశ్రద్ధలతో గోవిందుడి జ్యేష్ఠాభిషేకం

తిరుపతి కల్చరల్: గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం జ్యేష్ఠాభిషేకం వేడుకగా ప్రారంభమైంది. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. శత కలశ స్నపనం, మహా శాంతి హోమం చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తులను కల్యాణ మండపానికి వేంచేపు చేసి, స్నపన తిరుమంజనం నిర్వహించారు. పంచామృతంతో అభిషేకం జరిపారు. ఆ తర్వాత స్వామి వారి కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి కవచాధివాసం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి వారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో పెద్దజీయంగార్ స్వామి, చిన్న చిన్నజీయంగార్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ప్రధానార్చకుడు శ్రీనివాస దీక్షితులు, ఏఈఓ రవికుమార్‌రెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు రాధాకృష్ణ, ధనుంజయులు తదితరులు పాల్గొన్నారు.



హోమాలు, పూజలు చేస్తున్న అర్చకులు

వేడుకగా ముత్యాలమ్మ కొలుపు

పిచ్చాటూరు: మండలంలోని కీళపూడిలో ముత్యాలమ్మ కొలుపు శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు ఉదయం స్వామి, అమ్మవార్ల మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

మధ్యాహ్నం ఏఎంసీ చైర్‌పర్సన్ సునంద దంపతులు ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త పద్మనాభం మాట్లాడుతూ, శనివారం ముత్యాలయ్య, ముత్యాలమ్మ ఉత్సవమూర్తుల గ్రామోత్సవం, ఆదివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తుల అగ్నిగుండ ప్రవేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దాతలు

శ్రీనివాస సేతు గడ్డర్ల ఏర్పాటుకు ట్రయల్ రన్



పూజ చేస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: స్మార్ట్‌సిటీలో భాగంగా నిర్మిస్తున్న శ్రీనివాస సేతు వంతెన పనులు తుది దశకు చేరుకున్నాయి. రామానుజ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే రోడ్డులోని రైల్వేలైన్‌పై ఐరన్ గడ్డర్లను అమర్చే ప్రకియకు శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి, రైల్వే అధికారులు పూజలు చేసి ప్రారంభించారు. కమిషనర్, డిప్యూటీ మేయర్ మాట్లాడారు. వంతెనను అనుసంధానం చేసే ప్రక్రియలో అతి భారీ ఆరు ఐరన్ గడ్డర్లను ఏర్పాటు చేయడంతో దాదాపు శ్రీనివాస సేతు నిర్మాణం పూర్తవుతుందన్నారు. రైల్వే అధికారులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు పనులు చేయడానికి అనుమతి ఇచ్చారని, ఆరు గడ్డర్లు అమర్చేందుకు ఎంత సమయం పడుతుందనే దానిపై అంచనాకు వచ్చినట్టు చెప్పారు. శనివారం నుంచి పనులను వేగవంతం చేసి, మరో పది రోజుల లోపు పూర్తి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఈ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, తిరుపతి రైల్వే స్టేషన్ అధికారులు కుప్పాల సత్యనారాయణ, కృష్ణ, సుబ్బారావు, అప్కాన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్ గుడ్ హాస్పిటల్స్

Special Feature on Doctor's Day





శిశురక్షలో నాణ్యమైన వైద్యం

పెళ్లకూరు: సూళ్లూరుపేటలో నాలుగేళ్లుగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ శిశురక్ష ఆస్పత్రి మంచి గుర్తింపు పొందుతుంది. డాక్టర్ పీ పరమేశ్వరరావు చిన్నపిల్లలకు సంబంధించిన అన్నీ రకాల వ్యాధులకు పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తున్నారు. శిశురక్ష వైద్యశాలలో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండడంతో ఓపెన్‌కేర్ వార్మర్, డబుల్ సర్ఫేస్ ఫోటో థెరఫీ, నెబ్యూలైజర్, పల్స్ ఆక్సీమీటర్ అన్నీ రకాల టీకాలు అందిస్తూ చిన్నారుల ప్రాణాలకు భరోసాగా నిలుస్తున్నారు. అలాగే డాక్టర్ మాధురి గైనకాలజిస్టుగా అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు. సంతాన లేమితో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్యంతో సంతానం కలిగేలా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గర్భస్థ దశ నుంచి ప్రతినెలా బాలింతలకు సూచనలిస్తూ పౌష్టికాహారం మొదలు ఆరోగ్యపరమైన సలహాలు అందిస్తున్నారు. సాధారణ కాన్పులు, సిజేరియన్లు, ట్యూబెక్టమీ, హిస్టరెక్టమీ, గర్భసంచి సంబధిత సమస్యలు, సంతానలేమి చికిత్సలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడడంలో ఎలాంటి ఆందోళన లేకుండా నాణ్యమైన వైద్య సేవలను నమ్మకంగా అందిచడం ఇక్కడి వైద్యశాల ప్రత్యేకత.

అత్యుత్తమ వైద్యసేవలే లక్ష్యం



శిశువు పుట్టిన తరువాత తల్లిదండ్రులు తమ పేగుబంధాన్ని చూసుకుంటూ ఆనందంగా మురిసిపోయే క్షణాలను దీర్ఘకాలం సంతోషంగా సాగేలా చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. తల్లి పొత్తిళ్లలోని బిడ్డకు వైద్య పరీక్షలు చేసి, శారీరక లోపాలను గుర్తించి సరైన వైద్యం అందించి ఆరోగ్యవంతమైన బిడ్డలను తల్లిదండ్రులకు అప్పగించడం, వారి వంశావళిని నిలబెట్టడంలో చాలా తృప్తి ఉంటుంది. - డాక్టర్ పీ పరమేశ్వరరావు

ప్రాణాలను కాపాడడంలో తృప్తి



తల్లి కావాలనే తపన, కుటుంబానికి వారసులు కలగాలనే ఆశతో ఉన్న తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు అనంతరం మెరుగైన వైద్యం అందించి, సంతానం కలిగేలా వైద్య సేవలు అందించడం చాలా తృప్తినిస్తుంది. గర్భస్థ దశ నుంచి కాన్పు సమయం వరకు గర్భిణులను సంరక్షించుకుంటూ పండంటి బిడ్డకు జన్మనిచ్చేలా వైద్యం అందించడమే మా ప్రధాన కర్తవ్యం. తల్లీబిడ్డలను కాపాడడమే మా ఆస్పత్రి ఏకైక లక్ష్యం. -డాక్టర్ మాధురి

వేడుకగా మండలాభిషేకం

తిరుపతి కల్చరల్: కపిలతీర్థంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ మండలాభిషేకం శుక్రవారం వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, యజమాని సంకల్పం, రక్షాబంధనం, అగ్నిప్రతిష్ట, మహాశాంతి, కుంభావాహన, కుంభారాధన, మహాశాంతి హోమం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుడు వేణుగోపాల దీక్షితులు, ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో కె.సుబ్బరాజు, కంకణభట్టార్, గోవిందాచార్యులు తదితరులు పాల్గొన్నారు.































